డీఈవోపై చర్యలకు ఎమ్మెల్సీ వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పాద యాత్ర సమయంలో రూ. 50 లక్షలు ఇచ్చానన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు నేను చెప్పిందే వేదం. నా మాటే వినాలంటూ ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యా శాఖాధికారి వేధిస్తున్నాడని శాసనమండలి సభ్యుడు రాంగోపాల్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన డీఈవో రాఘవరెడ్డి అరాచకాలపై కలెక్టర్ విజయరామరాజుకు వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా హక్కుల కోసం పోరాడే ఉపాధ్యాయులు, విద్యార్థులకు నోటీసులు (మెమో) ఇచ్చారని ఇది ఈయన గారి రాజ్యాంగమా అంటూ ప్రశ్నించారు. అంతేగాకుండా కులంపేరుతో, మతం పేరుతో దూషిస్తున్నారని మహిళా ఉపాధ్యా యులనే గౌరవం లేకుండా ఎర్రచీరలే... కర్రోడా.. పొట్టోడా... బట్టనెత్తోడా అంటూ ఉపాధ్యాయులను పిలుస్తూ శునకానందం పొందు తున్నాడని దీన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఇది ఒంగోలు కాదని కడపకు ఎంతో చరిత్ర, పేరు ఉందని దాన్ని చెరిపేసేందుకే వచ్చినట్లున్నారన్నారు. ఒకే ఒక ఉపాధ్యాయ సంఘం చెప్పిందే వింటూ ఉపాధ్యాయ బదిలీల్లో ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ఉపాధ్యా య లోకానికి ఆదర్శంగా నిలవాల్సిన డీఈవో అసభ్యంగా అనుచితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న డీఈవో రాఘవరెడ్డిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు డీఈవో వ్యవహారశైలిపై కలెక్టర్కు ఫిర్యాదు చేశామని ఆయన ఒక మహిళా అధికారితో విచారణ చేయిస్తానని మాటిచ్చారన్నారు. డీఈవో ఇలాగే ఉంటే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో మీడియా బాధ్యులు జనార్ధన్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భరత్ నాయకులు గడ్డం శ్రీనివాసులు, విశ్వనాథ్, రాయుడు, ఉదయ్, జీవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్కులో నిబంధనలు పాటించాలి
కమీషనర్ వెంకటరమణయ్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ గాంధీ పార్కులో ప్రజలు నియమ నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య పేర్కొన్నారు. కమీషనర్ ఛాంబర్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకర మైన వాతావరణాన్ని అందించాలన్న ఆశయంతో రూ.4.50కోట్లతో గాంధీ పార్కును అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు ఎమ్మెల్యే మరియు మున్సిపల్ పాలకమండలి ఉచితంగా ప్రవేశము ఏర్పాటుచేశామన్నారు. మున్సిపల్ నియమ నిబంధనల ప్రకారం పార్క్‌లోకి ఎలాంటి ఫీజు అనుమతి లేదన్నారు. పార్కులో క్యాంటీన్ ఏర్పాటు చేశారని, క్యాంటీన్‌లోనే తినుబండారాలు తినేలా ఏర్పాటుచేశామన్నారు. పార్కులో ఎక్కడ పడితే అక్కడ తినేదానికి అనుమతించబడదని ఇది ప్రజలు గమనించి పార్క్‌ను శుభ్రంగా ఉండేలా సహకారం అందివ్వాలన్నారు. మున్సిపల్ గాంధీపార్క్ ఉదయం 5గంటల నుండి 9గంటల వరకు, మరియు సాయంత్రం 4గంటల నుండి రాత్రి గంటల వరకు ఉంటుందన్నారు. గాంధీ పార్క్ ప్రజల కోసం ఏర్పాటుచేయడం జరిగిందని, పార్క్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడ ప్రజలకు ఉందన్నారు.

క్రీడాకారులకు మెడల్స్‌ను అందజేసిన అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బెంగళూరు యూనివర్సిటీ జిమ్నాస్టియం హాల్ నందు ఐదవ నేషనల్ థైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీ లు వైఫా రవికుమార్, మనో షరీఫ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల్లో ఏడు రాష్ట్రా లు నుంచి 900 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి నగర్ లోని అఫ్జల్ ఖాన్ కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ గారి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అలకనంద, గితేష్,హాజీప్, జమీల్ అహ్మద్, సిల్వర్ మెడల్ షేక్ సాదిల్, సేహాల్ ఖాన్ లకు మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయకొండ పోటీల్లో జిల్లా జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని కడప నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అఫ్జల్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బండి బాబు, కోచ్ ఇర్ఫాన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

భాగవత పారాయణం ఆనందదాయకం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: నంద్యాల జిల్లా బనగానిపల్లె నియోజకవర్గ పరిధిలోని యాగంటి పుణ్య క్షేత్రంలో భాగవత పారాయణం ఏర్పాటు చేయడం ఆనందదాయకమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్, అనంతపురం ఉభయ జిల్లాల మీడియా చైర్మన్ యాగంటి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగవత సప్తాహం కార్యక్రమానికి సోమవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ నంద్యాల జిల్లా అధ్యాత్మికంగా పేరుగాంచిందన్నారు. నంద్యాల జిల్లాలో జ్యోతిర్లింగం, శక్తిపీఠంతో పాటు 108వైష్ణవ క్షేత్రాలలో అహోబిలం, యాగంటి వంటి మహాపుణ్యక్షేత్రాలు కలిగి ఉండటం చారిత్రతకు అద్దంపడు తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవాల న్నారు. భారతం, రామాయణం, భాగవతం వంటి పౌరాణిక పురాణాలు హైందవ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లు అన్నారు. వీటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. యాగంటిలో భాగవత సప్తాహం కార్యక్రమం ఏర్పాటు చేసిన బాలకృష్ణారెడ్డిని అభినందించారు.

మ్యానిఫెస్టోపై టిడిపి అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో టీడీపీ హామీ ఇచ్చిన మేనిఫెస్టోలోని మహా శక్తి పథకానికి సంబంధించి టిడిపి నాయకులు సోమవారం ఎన్టీఆర్ కాలనీ లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచినీరు, ఐదు సంవత్సరాలలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేయడం తదితర పథకాల గురించి ప్రజల కు వివరించారు. ఈ కార్యక్రమంలో అనసూయమ్మ, మహిళా నాయకురాలు మిర్యాల జ్యోతి, యూనిట్ ఇన్చార్జి దగ్గుబాటి వెంకటేశ్వర్లు, పల్లపనేని శ్రీనివాసులు, దుగ్గినేని చంద్రబాబు నాయుడు, కళాధర్, దుర్గ, వెంకటేశ్వర్లు, మహమ్మద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నతనంలోనే విద్యాబుద్ధులు నేర్పాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చిన్నప్పుడే పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాలని అప్పుడు వారు క్రమశిక్షణతో చదువుకుంటారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక జడ్పీహైస్కూల్ నందు పరిసరాల నందు టీటీడీ నిధులతో ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాలను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అమృత హస్తాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1, 2, 3 తరగతుల్లోనే విద్యార్థులకు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు విద్య చెప్పాలని వారు అప్పటి నుంచే చదువుపై మక్కువ చూపుతారని చిన్నతనంతో వారికి మంచి అలవాట్లు నేర్పించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలంలో బ్రహ్మాండంగా జరిగిందని ఈ కార్యక్రమంలో అర్హులందరికీ అన్ని సర్టిఫికెట్లను ఇక్కడే ఇస్తున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేలా వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని అర్హులకు ఉచితంగా ఇస్తున్నట్లు వారు తెలిపారు. ముందుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా, ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఆకేపాటి శివారెడ్డి, చేలూరు శేషారెడ్డి, చిట్టేపల్లె సుబ్బారెడ్డి పుష్పగుచ్ఛాలు ఇచ్చి వారిని దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట వైసీపీ మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, ఒంటిమిట్ట ఎంపీటీసీ సుప్రియ, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, టీటీడీ కాంట్రాక్టర్ చిట్టేపల్లె సుబ్బారెడ్డి, చిట్టేపల్లె శ్రీనివాసులు రెడ్డి, రాచపల్లె సర్పంచ్ ప్రతినిధి బాష, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, తాహసీల్దార్ మధులత, ఎంపీడీఓ రెడ్డయ్య, రఘురామిరెడ్డి, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : మణిపూర్‌లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న సంఘ టనలపై సకాలంలో స్పందించడంలో కేంద్రం ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం ఉందన్నారు. మణిపూర్ ఘటనకు నిరసనగా కడప నగరంలోని సెవెన్ రోడ్స్ దగ్గర ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కాగడాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. యాంటీ ఎన్ ఆర్సీ జెఏసి కన్వీనర్ అహ్మద్ బాబు బాయ్ మాట్లాడుతూ మైతేయి (బ్రాహ్మణ, క్షత్రియ మరియు దళిత కులాలుగా వర్గీకరింపబడింది) కులంను గిరిజన తెగల జాబితాలోకి చేర్చమని మణిపూర్ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించడంతో జో, పౌమీ నాగా, అంగామీ, కుకీ వంటి గిరిజన తెగల సమూహాలు గిరిజన తెగల ఆచార వ్యవ హారాలతో సంబంధంలేని ఆర్థికంగా, సామాజికంగా బలమైన మైత్రేయి కులాన్ని గిరిజన తెగల జాబితాలోకి చేరిస్తే తమకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆందోళనకు గురయ్యారన్నారు. దీనితో గిరిజనేతరులైన మైత్రేయి, గిరిజన తెగలు జో, కుకీ, అంగామీ, పౌమీ నాగా తదితరులు మధ్య ఘర్షణలు, పరస్పర దాడులు, హత్యలు మరియు అత్యా చారాలు జరిగాయి. ఈ ఘర్షణలలో లూటీలు, దహనాలు, స్త్రీలపై అత్యాచారాలు, అపారమైన ఆస్తి నష్టం జరిగి ప్రజల జీవితాలు అల్లకల్లోలమయ్యాయన్నారు. ఈ అల్లర్లను అదుపు చేయడంలో బిజెపి నాయ కత్వంలోని ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని తీవ్రమైన విషయంగా పరిగణనలోకి తీసుకోక పోవడంతో నెలల తరబడి ఘర్షణలు చెలరేగాయన్నారు. నాగా గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి. అత్యాచారం చేసినట్లు సామాజిక మాధ్యమాల ద్వారా విషయం వెలుగులోకి రావడం చూస్తుంటే అక్కడ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో. అర్థం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం, క్రిస్టియన్లు అయిన గిరిజన ప్రజలు ఘర్షణలలో ఎక్కువ సంఖ్యలో బలవు తున్నా నిమ్మకునీరెత్తినట్లు చూస్తుండటం సరైన వైఖరి కాదన్నారు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నమా లేక ఆటవిక సమాజంలో ఉన్నామా అనే అనుమానం కలుగు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మరియు మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పి పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకుని రావడానికి తక్షణమే తగుచర్యలు తీసుకోవాలని, వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, బుగ్గవంక వంతెనలు సాధన సమితి నాయకుడు హమీద్, మన్సూర్ అలీ, చేతివృత్తుల ధారుల సంఘం జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి,, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు సుబ్బారాయుడు, ఏఐటీయూసీ నగర నాయకులు నారాయణ, నాగిరెడ్డి, బీమరాజు, పుల్లయ్య, శ్రీనివాసులు. సోను, వల్లి మహ్మద్, పాలేటి, రఫీ, అబ్దుల్, నాగరాజు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో ఆక్రమణ లపై సమగ్ర విచారణ జరిపించాలని ఆర్డీఓ వెంకటేశులకు కాంగ్రె స్ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్ ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి విన్నవించారు. ఆ మేరకు స్థానిక కార్యాలయంలో ఆయన ఆర్డీఓకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పులివెం దుల పట్టణ ప్రాంతంలో చాలా ప్రదేశాలలో బంజరు భూములు పోరంబోకు వంకలు వాగులు, కాలువలు డీకే టి ఆర్ ఎస్ ఆర్ రస్తాలు ఆక్రమణకు గురయ్యాయని తెలిపారు. దర్జాగా ఆక్రమించిన స్థలాలలో కొంతమంది స్వార్థపరులు పెద్ద పెద్ద భవంతులు నిర్మించుకున్నారన్నారు. మరికొందరు ఇతరులకు విక్రయించి రిజిస్ట్రేషన్లు కూడా చేయించారన్నారు. గతంలో ఈ ఆక్రములపై తాము సాక్షాదారాలతో సహా జిల్లా స్థాయి అధికారులకు వివరించామన్నారు. కానీ ఎలాంటి ఫలితం లేదన్నారు. పులివెందుల పట్టణంలో ఆక్రమణకు గురైన స్థలాల విషయమై సమగ్ర విచారణ జరిపించి ఆక్రమించిన వారిపై తీసుకోవాలని తాను వినతిపత్రంలో కోరినట్లు వెల్లడించారు. ఇందుకు ఆర్డిఓ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ పులివెందుల రూరల్ వేముల మండల నాయకులు కే తిరుపాల్ రెడ్డి, మహేంద్ర,పులివెందుల అసెంబ్లీ మైనార్టీ అధ్యక్షులు బాషా లు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలం లోని వెంకట రాజంపేట గ్రామ నివాసి సబ్ రిజిస్టర్ శ్యామలమ్మ భర్త శేఖర్ రెండు రోజుల క్రితం రెడ్డిపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. సోమవారం రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ రెడ్డి వెంకట రాజంపేట చేరుకొని ఆయన పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన 10 లక్షల రూపాయలు చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పృధ్వి రెడ్డి, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, మందిరం గంగిరెడ్డి, పాలిగిరి మల్లికార్జున్ రెడ్డి,మండల కన్వీనర్ బొలినేని రామ్మోహన్ నాయుడు, జడ్పిటిసి ప్రతినిధి దాసరి పెంచలయ్య, కోలా కొండయ్య తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ రక్తగ్రూపు నిర్ధారణ తెలుసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ రక్తగ్రూపు నిర్ధారణ గురించి తెలుసుకోవాలని ప్రిన్సిపల్ వెంకట సుబ్బయ్య తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో సోమవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రక్త గ్రూప్ నిర్ధారణ, రక్త హీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో రక్తగ్రూపు నిర్ధారణ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్త గ్రూప్ నిర్ధారణ చేసుకోవడం ఎంతో అవసరం అని, అలాగే ఆరోగ్య స్థితి తెలుసుకోవడానికి రక్త శాతం పరీక్షలు బాలికలకు ఎంతో ఉపయోగకరమన్నారు. కళాశాలలో సుమారు 630 మంది విద్యార్థినిలకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సేవా సమిఇ అధ్యక్షుడు రాజు, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్‌లు అర్జున్ ల్యాబ్ గూడూరు జగన్, సురేష్, నవనందీశ్వర ల్యాబ్ నాగార్జున, గంగా జశ్విత ల్యాబ్ రాజ శేఖర్, మథర్ థెరిస్సా ల్యాబ్ మహమ్మద్ రఫీలు పాల్గొన్నారు.

యుపిఎస్సి విజేత ధర్మానాయక్‌కు వైవీయూ విసి ప్రశంసలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ పూర్వ విద్యార్థి బి.ధర్మా నాయక్‌ను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య ప్రశంసించారు. ధర్మానాయక్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ శాఖలో సీనియర్ గ్రేడ్ గేజిటెడ్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికైన సందర్భంగా తమ విశ్వవిద్యాలయ ఉపకులపతిని, కుల సచివులను జర్నలిజం శాఖ అధిపతి డా.టి శ్యామ్ స్వరూప్ ఆధ్వర్యంలో వెళ్లి కలిశారు. సుండుపల్లె మండలం, వైఎస్ పాళెం కుప్పగుట్టపల్లెకు చెందిన ధర్మానాయక్ 2017- 19 విద్యా సంవత్సరంలో వైవియు జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ లో పీజీ చదివారని జర్నలిజం శాఖ విభాగాధిపతి వివరించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఢిల్లీలో జరిగిన ఇంటర్వ్యూలో 267 మందితో పోటీపడి ఎస్‌టి కేటగిరీలో రాణించినట్లు తెలిపారు. జాతీయస్థాయి పరీక్షల్లో రాణించి జర్నలిజం శాఖ, విశ్వవిద్యాలయ కీర్తిని నిలిపేలా శ్రమించిన ధర్మా నాయక్ వైవియు సొంత శాఖ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపకులపతి సూచించారు. విశ్వవిద్యాలయంతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ఇక్కడ విద్యార్థులకు ప్రయోజనకరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని తెలిపారు. కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ యూపీఎస్సీ వంటి జాతీయ పరీక్షల్లో జర్నలిజం విద్యార్థి రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యార్థులు ఇతనిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యూపీఎస్సి విజేత ధర్మానాయక్ మాట్లాడుతూ వైవీయూ జర్నలిజం శాఖ హెచ్వోడీ ,అధ్యాపకుల మార్గదర్శకత్వం తన విజయానికి ఎంతగానో దోహద పడిందన్నారు.

బిసివైపి అధినేత రామచంద్రయాదవ్‌పై మరక మండిపాటు

విశాలాంధ్ర-పులివెందుల: నూతనంగా స్థాపించిన భారత చైతన్య యువజనపార్టీ అధినేత రామచంద్రయాదవ్‌పై కాలుష్య నియంత్రణ మండలి బోర్డు రాష్ట్ర డైరెక్టరు మరక శివకృష్ణారెడ్డి నిప్పులు చెరిగారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఢిల్లీలో లాబియిం గ్ చేసుకుంటున్న రామచంద్ర యాదవ్ బిసిలకు ఏమి చేశారోచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవల స్వార్థప్రయోజనాల కోసం రామచంద్రయాదవ్ బిసివైపి పార్టీని స్థాపించారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుమ్మక్కు రాజకీయ పార్టీలు ఎన్ని వచ్చినా ముఖ్యమంత్రి జగన్ కు ఏమీ కాదని ధ్వజమెత్తారు. ఆర్థిక ప్రయోజనాల కోసం పాకులాడే రామచంద్ర యాదవ్ కు సిఎమ్ జగన్‌ను విమర్శించే స్థాయి ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో కేవలం కులాల మధ్య చిచ్చు పెట్టేందుకే రామచంద్ర యాదవ్ కొత్తగా భారత చైతన్య యువజన పార్టీ స్థాపించారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని తట్టుకోలేమనే దురుద్దేశంతో కొత్తగా రాజకీయ పార్టీలు ఆయుర్భవిస్తున్నాయన్నారు. ఇందుకు భారత చైతన్య యువజన పార్టీ ఒక ఉదాహరణగా వెల్లడించారు. 2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకు బడుగు బలహీన అన్ని వర్గాల ప్రజలకు చేయూతనందించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లోనూ అలాగే నామినేటెడ్ పదవుల నియామకంలోనూ జగన్ పాదర్శకత పాటించారన్నారు. ఈ రెండింటి విషయంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. తిరుగులేని శక్తిగా ఎదిగిన వైసీపీని ఎలాగైనా దెబ్బ తీయాలన్న కుట్రతో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు కలిసి ఈ పన్నాగం పన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిపై రామచంద్ర యాదవ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. జగన్ విమర్శించే నైతిక హక్కు రామచంద్ర యాదవ్‌కు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నిరుపేదల శాతం తగ్గిందని నీతి అయోగ్ సంస్థ వెల్లడించింది అన్నారు. 2016 డిసెంబర్ నాటికి 11.77 శాతం మంది పేదలు ఉన్నారని, అదే జగన్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత 2021 డిసెంబర్ నాటికి 6.06 శాతం నిరుపేదలు ఉన్నట్లు నీతి అయోగ్ తెలిపిన విషయాన్ని శివకృష్ణారెడ్డి వెల్లడించారు జగన్ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసింది అనడానికి ఇంతకంటే ఉదాహరణం ఇంకేమి కావాలా అని ప్రశ్నించారు. ఎవరు ఏమన్నా మరిన్ని పుట్టగొడుగుల్లా రాజకీయ పార్టీలు వచ్చినా ముఖ్యమంత్రి జగన్ కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. రాగల సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి మరోసారి కని విని ఎరుగని మెజారిటీతో ఘన విజయం సాధించి సంచలనం సృష్టిస్తుందని శివ కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

సిమ్ కార్డుల అక్రమ విక్రేతలపై కేసుల నమోదు: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : సరైన డాక్యుమెంట్లు లేకుండా జిల్లాలో అక్రమంగా సిమ్ కార్డులు విక్రయిస్తున్న వారిపై 4 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్.పి అన్బు రాజన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ ఇటీవల నూతనంగా ప్రవేశ పెట్టిన సీఈఐఆర్ ద్వారా జిల్లాలో 110 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్.పి అన్బురాజన్ తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనం చేయబడినా బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్.పి సూచించారు. డబ్బులను రెట్టింపు చేస్తామని మాయమాటలు చెప్పే సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని ఎస్పీ తెలిపారు. ఇటీవలి కాలంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని మీ డబ్బులను రెట్టింపు చేస్తామని మాయ మాటలు చెబుతూ సైబర్ నేరగాళ్లు లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి అన్బురాజన్ ఐ.పి.ఎస్ సూచించారు. సైబర్ నేరగాళ్లు సెల్ ఫోన్ కాల్స్ ద్వారా, వాట్సాప్ కాల్ ద్వారా మెసేజ్ లు పంపి మోసగిస్తున్నారని, బాధితుల ఫిర్యాదుపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జిల్లా ఎస్.పి అన్బురాజన్ తెలిపారు.

8 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర-సిద్ధవటం : మండలంలోని నేకనాపురంలో ఆదివారం జరిగిన ఘర్షణ కేసులో 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తులసి నాగ ప్రసాద్ తెలిపారు. నేకనాపురం గ్రామంలో శ్రీనివాసులు ఇంటి వద్ద కుమార్ రెడ్డితో పాటుగా మరో 7గురు ఘర్షణ పడ్డారన్నారు. ఈ ఘర్షణలో శ్రీనివాసులుతో పాటుగా మరో ముగ్గురికి గాయాలయ్యాయన్నారు. ఈ మేరకు బాదితుల ఫిర్యాదు మేరకు కుమార్ రెడ్డితో పాటుగా మరో 7 గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా మహిళల నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-కడప రూరల్ : మణిపూర్ మారణ హోమాన్ని కారకులైన బిజెపి ప్రభుత్వం మేటీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివలన కుకీ తెగకు చెందిన గిరిజనలు అభద్రత భావానికి గురై తమ భూములను మరియు రిజర్వేషన్లను మేఇటీల చేతికి వెళ్లిపోవటానికి నిరసిస్తూ ట్రైబల్ సోల్డారిటీ మార్చ్ పేరిట మెటీలకు ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్ రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల నాయకురాళ్లు మాట్లాడుతూ అయితే ఇలా రెండు తెగలకు మధ్య మొదలైన ఘర్షణ 270 గ్రామాలను 3400 పై ఇళ్లను అగ్నిహోమంగా మార్చి ధ్వంసం చేశారు కొన్ని వేలాది సంఖ్యలో మనుషులను హతమార్చుతుంటే ప్రపంచ ప్రఖ్యాతి చెందిన క్రీడాకారులు మరియు రాజ్యసభ మెంబర్ అయిన మేరీ కోమ్ తమ ట్విట్టర్ లో దేశ ప్రధాని మోడీకి హోంమంత్రి అమిత్ షాని ట్యాగ్ చేసినా మణిపూర్ రాష్ట్రం తగలబడిపోతుంది కాపాడండి అని మొరపెట్టుకున్నారు అయినా నరేంద్ర మోడీ మౌనం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా నరేంద్ర మోడీ మౌనం పట్ల మణిపూర్ ప్రజలు దిగ్భ్రాంతికి గురవుతూ కనీసం జూన్ 18న మన్ కీ బాత్ ప్రసారంలో మణిపూర్ మారనకాండం గురించి ప్రస్తావన దేశం ముందుకు వస్తుందని మనమందరం రక్షించబడతామని ఎంతో ఆశగా ఎదురుచూసిన మణిపూర్ ప్రజల గురించి ఒక్క పదం కూడా లేకపోయేసరికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చురచంద్పూర్ నుండి మొదలైన ఘర్షణలు అన్ని గ్రామాలలో మణిపూర్ అంతట హింసాత్మక వాతావరణాన్ని నెలకొల్పింది. దీంట్లో భాగంగానే గత రెండు నెలల ముందు జరిగిన సంఘటన కుకీ స్త్రీలను వివస్త్రణ చేసి యావత్తు ప్రపంచాన్ని కుదిపివేసింది. ఈ వీడియోను చూసి సుప్రీం కోర్ట్ వ్యాఖ్యానించిన తర్వాతే దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనాన్ని వీడారు. ఇప్పటికైనా మణిపూర్లో శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

స్టాఫ్ నర్సులకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారు లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్‌లో నవజాత శిశువుల విభాగంలో పనిచేసే స్టాఫ్ నర్సలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా డిపార్ట్మెంట్ హెడ్ నర్సు జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిలీవ్ అవుతున్న స్టాఫ్ నర్సులు నవజాత శిశువుల విభాగంలో పురిటి పిల్లలకు ఎనలేని సేవలం దించారని, వారందరు బాగా కలిసి మెలిసి పై అధికారుల ఆదేశాల మేరకు పని చేసుకొంటు పురిటి పిల్లలకు సేవలందిం చారన్నారు. పిల్లల తల్లిదండ్రుల మన్ననలు పొందారన్నారు. మీ వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అంది, వారి మన్ననలను పొందాలని కోరుకుంటున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్టాఫ్ నర్సులు చౌడేశ్వరి దేవి, కెజియా, స్టాఫ్ నర్సులు బేబిరాని, ఎస్తర్, రీటారాణి, అనురాధ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సుజాత, నవజాత శిశువుల విభాగంలోని సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: రైతులు ప్రజలు వారి వారి సమస్యలపై స్పందన లో ఫిర్యాదు చేసుకున్న అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు ముదిరేవుల సుదర్శన్ రెడ్డి తాసిల్దార్ ఉదయ శంకర్ రాజుకు సూచించారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై చాలా కాలం నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతూ నే ఉన్నారని వారి సమస్యకు స్థానిక వీఆర్వోలతో చర్చించి ఎప్పటి కప్పుడు పరిష్కారం చూపే విధంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్నప్ప, వెంకటరామిరెడ్డి మాజీ సర్పంచ్ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : కడప జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

నేడు టీడీపీ ఇంటిగ్రేట్ శిక్షణ : భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ కేంద్రమైన జమ్మల మడుగు పట్టణం ఆర్టీసీ బస్టాండు సమీపంలోని నూతన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరుగు పార్టీ ఇంటిగ్రేట్ శిక్షణా కార్యక్రమానికి ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జి లు హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యు లు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంట ల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగు ఈ కార్యక్ర మంలో పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర సదస్సు గోడపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ ట్రుబుల్ కమిటీ (ఏపీయుటీయుఎస్‌సి) ఆధ్వర్యంలో ఈ నెల 26న విజయవాడలో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఇందుకు సంబం ధించిన పోస్టర్లను ఇక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు 45శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ఇవ్వాలని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులనురెగ్యులర్ చేయాలని, జేఎల్‌ఎం గ్రేడ్-2 ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రొహిబిషన్ డిక్లేర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కారుణ్య నియామకాలలో అడ్డగోలు నిబంధనలను తొలగించాలని కోరుతూ జరుగనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు డిమాండ్ చేశారు.

అన్నదానం పుణ్యకార్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పేదలు, ఆకలైన వారికి అన్నం పెడితే శివాలయంలో కానీ రామాలయంలో కానీ వెయ్యి దీపాలు వెలిగించినట్లు సమానమని ఒంటిమిట్ట మహిళా కానిస్టేబుల్ జయరాణి అన్నారు. సోమవారం కడప-చెన్నై ప్రధాన రహదారిలోని కాశీవిశ్వేశ్వర దేవాలయం వద్ద మంటపంపల్లె గ్రామస్తులు అంబవరం శాంతిరెడ్డి, అంబవరం శివమ్మ ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి మహిళా కానిస్టేబుల్ జయరాణి ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు, యాచకులకు, బాటసారులకు, ప్రయాణికులకు, పేదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, సీనియర్ జర్నలిస్టు ఎనమదల కిరణ్‌కుమార్, సూర్య విలేకరి ముస్తఫ, వంట మాస్టర్ రమణ పాల్గొన్నారు.

వైసీపీలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూ రు గ్రామానికి చెందిన నల్లమేకల శేఖర్‌రెడ్డి, కుమార్‌రెడ్డితో పాటు మరో 50 కుటుంబాలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమై ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పని తీరు మెచ్చి వైసీపీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వారికి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పాఠశాల సిబ్బంది నిర్లక్ష్య ధోరణి మానుకోవాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న పాఠశాల కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్య ధోరణి మాను కోవాలని పాఠశాలలో విధ్యార్థులకు నాణ్యమైన భోజనం ఆ పాఠశాలలో శుభ్రతను నాణ్యత లోపిస్తుందని గత రెండు రోజుల క్రితం బాత్రూంకు వెల్లి జారిపడిన బాలికను హాస్పిటల్‌లో జాయిన్ చేయడం దానిపైన విచారణకు రావడం జరిగిందని జిల్లా డీసీఓ విజయలక్ష్మి సోమవారం పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం అక్కడ మరుగుదొడ్లు శుభ్రత, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తుందని కింది స్థాయి సిబ్బంది విధులకు కొంత ఆటంకం కల్పించడం పిల్లలకు రుచి కరమైన భోజనాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని అన్నారు. ప్రభుత్వం అందించే మెనూ ప్రకారంగా భోజనం అందిచాలన్నారు. తల్లిదండ్రుల ద్వారా ఉడకని భోజనం, కూరలు కూడ సరిగ లేకపోవడంతోనే పిల్లలు భోజనాలు సరిగా చేయక పేరెంట్స్‌కు తెలపడం జరుగుతుం దని అధికారులు కూడ తమ విధులను సక్రమంగా నిర్వహిం చాలని అన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ అనూష, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

మోడీ, అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి- అఖిలపక్ష పార్టీ, మహిళా సంఘాల డిమాండ్
కడపలో అల్మాస్ పేట వద్ద నుండి 7 రోడ్ల వరకు భారీ ర్యాలీ- కడప ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష నేతలు

విశాలాంధ్ర-కడప రూరల్ : మణిపూర్‌లో మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కల్పించలేని మోడీ, అమిత్ చాలు రాజీనామా చేయాలని సోమవారం కడప నగరంలో అఖిలపక్ష పార్టీలు మహిళా సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. బాబు బాయ్ నేతృత్వంలో సాగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, తెలుగుదేశం అమీర్‌బాబు, వైసిపి అహ్మద్ భాషా, సిపిఎం రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సత్తారు, ఏపీ మహిళా సమాఖ్య బషీరున్నిసా, ఆర్‌సిపి మహిళా సమాఖ్య తస్లీమా, వైఎస్ఆర్‌సిపి ఐఎన్ సుబ్బమ్మ, మహిళా నేతలు పర్వీన్‌లు మాట్లాడుతూ మణిపూర్ మారణ హెూమాన్ని కారకులైన బిజెపి ప్రభుత్వం మేటీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివలన కుకీ తెగకు చెందిన గిరిజనలు అభద్రత భావానికి గురై తమ భూములను మరియు రిజర్వేషన్లను మేఇటీల చేతికి వెళ్లిపోవటానికి నిరసిస్తూ ట్రైబల్ సోల్జారిటీ మార్చ్ పేరిట మెటీలకు ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్ రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించారు. అయితే ఇలా రెండు తెగలకు మధ్య మొదలైన ఘర్షణ 270 గ్రామాలను 3400 పై ఇళ్లను అగ్నిహెూమంగా మార్చి ధ్వంసం చేశారు. కొన్ని వేలాది సంఖ్యలో మనుషులను హతమార్చుతుంటే ప్రపంచ ప్రఖ్యాతి చెందిన క్రీడాకారులు మరియు రాజ్యసభ మెంబర్ అయిన మేరీ కోమ్ తమ ట్విట్టర్‌లో దేశ ప్రధాని మోడీకి హెూంమంత్రి అమిత్ షాని ట్యాగ్ చేసినా మణిపూర్ రాష్ట్రం తగలబడిపోతుంది కాపాడండి అని మొరపెట్టుకున్నారు. అయినా నరేంద్ర మోడీ మౌనం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా నరేంద్ర మోడీ మౌనం పట్ల మణిపూర్ ప్రజలు దిగ్భ్రాంతికి గురవుతూ కనీసం జూన్ 18న మన్ కీ బాత్ ప్రసారంలో మణిపూర్ మారనకాండం గురించి ప్రస్తావన దేశం ముందుకు వస్తుందని మనమందరం రక్షించబడతామని ఎంతో ఆశగా ఎదురుచూసిన మణిపూర్ ప్రజల గురించి ఒక్క పదం కూడా లేకపోయేసరికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే 550 పౌర సమాజ బృందాలు ప్రజా ప్రతినిధులు రచయితలు కలిసి విచ్ఛిన్నకర నగర రాజకీయాలకు తావు లేకుండా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని సంయుక్త ప్రకటన చేశారు. కానీ మోడీ మాత్రం మణిపూర్ గురించి పట్టించుకోకపోగా అమెరికా పర్యటనకు వెళ్లడం చాలా సిగ్గుచేటు అన్నారు. అసలు కుకీ తెగకు చెందినవారు మన దేశం వాళ్లే కాదని మయన్మార్ నుండి వలస వచ్చారని వివక్షరహితంగా రాజకీయాలు చేస్తూ రెండు తెగలకు మధ్య విద్వేషాలను చాలా రేపుతూ దాడులు చేయడం జాతుల మధ్య యుద్ధాలు జరగడానికి కారణం కేవలం బిజెపి ప్రభుత్వమే కారణమని అందుకోసమే చురచంద్పూర్ అనే గ్రామంలో బిజెపి ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అక్కడి ప్రజల ఇళ్లను ధ్వంసం చేసి ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వకుండా మీరందరూ కొండ ప్రాంతాలను అక్రమించుకున్నారని ఖాళీ చేయించారు. ఇలా చురచంద్పూర్ నుండి మొదలైన ఘర్షణలు అన్ని గ్రామాలలో మణిపూర్ అంతట హింసాత్మక వాతావరణాన్ని నెలకొల్పింది దీంట్లో భాగంగానే గత రెండు నెలల ముందు జరిగిన సంఘటన కుకీ స్త్రీలను వివస్త్రణ చేసి యావత్తు ప్రపంచాన్ని కుదిపివేసింది. ఈ వీడియోను చూసి సుప్రీం కోర్ట్ వ్యాఖ్యానించిన తర్వాతే దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనాన్ని వీడారు. ఇప్పటికైనా మణిపూర్లో శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, నగర కన్వీనర్ మైనుద్దీన్, వైయస్సార్సీపి సుభాన్ భాష, షఫీ పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని
స్పందనలో ఐసిడిఎస్ పిడికి ఏఐటియుసి వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తం గా అంగన్వాడి సెక్టార్ల రీ ఆర్గనైజేషన్ పేరిట చేపట్టిన విలిన ప్రక్రియ ఎక్కడ జరగని విదంగా ప్రొద్దుటూరు 1 , ప్రొద్దుటూరు 2 సెక్టార్‌లోని అంగన్వాడి కేంద్రాలను అధికారులు అడ్డదిడ్డం గా, అస్తవ్యస్తంగా, పారదర్శకంగా చేపట్టకుండా ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టులోని వివిధ సెక్టార్ పరిధిలోకి విలీనం మూలంగా అంగన్వాడీ కార్యకర్తలకు ఇబ్బందు లు కలుగుచున్నాయని వాటిని పరిష్కరించాలని సోమవారం కలెక్టర్ ఆఫీసులో స్పందన కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మీకి ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి, నగర సహాయ కార్యదర్శి గంజికుంట నాగరాజు, వీరయ్యలు కడప కలెక్టర్ ఆఫీసులో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఒక సచివాలయానికి 4 అంగన్వాడి కేంద్రాలు, మరొక సచివాల యానికి కేవలం ఒక అంగన్వాడి కేంద్రం మాత్రమే ఏర్పాటు చేశారని సెక్టార్ వారిగా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రొద్దుటూరు 1, 2 సెక్టార్స్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను అన్నింటిని అర్బన్ ప్రాజెక్టు లోనికి విలీనం చేసిన తర్వాత వాటిని యధావిధిగా సెక్టార్స్ వారిగా కొనసాగించాలని అలా కాకుండా వివిధ సెక్టార్లలోనికి విలీనం చేయడం మూలంగా రిపోర్ట్స్ సబ్మిట్ చేయడంలో కష్టతరమ వుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు అంగన్వాడీ కార్యకర్తలను మీకు జీతాలు నిలబెడతామని, డ్యూటీ సర్టిఫికెట్స్ ఇవ్వమని బెదిరింపులకు గురి చేయడమే కాకుండా స్వరాజ్య నగర్ సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు వేరే ప్రాంతంలోని సాటి అంగన్వాడి కార్యకర్తలను పరిశీలకులుగా పంపించి మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నా రని సచివాలయాల వారీగా సెక్టార్ల ఎంపిక చేయాలని లేని పక్షంలో కార్యకర్తలకు ఏం జరిగినా ప్రొద్దుటూరు అర్బన్ ఐసిడిఎస్ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. అంగన్వాడి సమస్యలు వెంటనే పరిష్కరించబోతే ఏఐటీయూ సీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు.

శంకుస్థాపన చేయడం చరిత్రలో చెరగని ముద్ర

విశాలాంధ్ర-పులివెందుల: అమరావతిలో రాజధాని ప్రాంత అభివృద్ధి (సిఆర్‌డిఏ) పరిధిలో పేదల ఇళ్లకు శంకుస్థాపన చేయడం చరిత్రలో చెరగని సంతకమని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ అన్నారు. స్థానిక ఎస్పీఎఫ్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అమరావతి లో పేదలకు ఇళ్ల కేటాయించడం శుభపరిణామన్నారు. ఒక విధంగా ఈ నిర్ణయం పేదల పండుగ అని చెప్పవచ్చు న్నారు. ఒక్కొక్క అక్క చెల్లెమ్మ లకు ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లను నిర్మించేందుకు దాదాపు 10 నుంచి రూ.15 లక్షల వరకు ప్రభుత్వానికి ఖర్చు వస్తుందన్నారు. అయినా సీఎం జగన్ మొక్కవోని ఆత్మ విశ్వాసంతో ఇచ్చిన మాటకు కట్టుబడిన ఏకైక ముఖ్యమంత్రి జగనే అన్నారు. అమరావతిలో సుమారు 50,793 ఇళ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేయడం ద్వారా పేద అక్కచెల్లెళ్లమ్మల భవిష్యత్తుకు భరోసా కల్పించి పేదల పక్షాన నిలిచి పేదల పక్షపాతి అనిపించుకున్నారని తెలిపారు. పేదల కోసం అహర్నిశలు కష్టించే జగన్‌ను కృషి అభినందనీయమన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే లాభదాయం: డీపీఎం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ప్రకృతి వ్యవసాయం తోనే రైతులకు లాభదా యకమని అలాగే ప్రజలకు ఆరోగ్యంగా ఉంటారని డీపీఎం రామకృష్ణమరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ఆర్‌బికెలో మండల స్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీపీఎం రామకృష్ణమరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రకృతి ఆహారం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఎలాంటి జబ్బులు రావని శక్తివంతంగా ఆహారం ఉంటుందని ఈ పైరుపై క్రిమిసంహారక మందులు వాడరని ఎరువు, ఆవుపేడ, జీవామృతం ఇలాంటి వాటితోనే పైరును పండిస్తారని అందుకు రైతులకు లాభదాయకమని భూమి సారవంతంగా ఉంటుందన్నారు. సిబ్బంది కలిసి గ్రామాలకు వెళ్లి ఆ గ్రామాలకు ఆదర్శంగా ఉండే ఏటీఎం మోడల్ విధానాన్ని అమలు పరచాలని చెప్పడం జరిగింది. సిబ్బంది సొంత పొలంలో కూడా వారిని అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా రైతులకు సిబ్బంది ప్రకృతి వ్యవసాయంపై బాగా అవగాహనతో పాటు మెళకువలు నేర్పాలని ఒంటిమిట్ట మండలం మొత్తం ప్రకృతి వ్యవసాయం జరిగే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రభాకర్‌రాజు, వీహెచ్‌ఏ ప్రియదర్శిని, ప్రకృతి వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఎన్ఎఫ్ఏ మేరీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశానానికి దారి చూపకపోతే ఉద్యమం చేస్తాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని స్మశాన వాటికకు దారి చూపకపోతే ఉద్యమం చేపడతామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలోని సభా భవణంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు కాలనీలకు చెందిన వ్యక్తులు ఎవరైన చనిపోయిన యెడల వారి అంత్యక్రియ లను నిర్వహించడానికి స్మశానానికి తీసుకువెల్లేందుకు దారులు లేక వారు పడుతున్న ఇబ్బందులను ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్మశానానికి దారి చూపించాలని బీజేపి బ్రహ్మంగారి మఠం శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సార్లు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాల రూపంలో అందచేసిన ఫలితం లేదన్నారు. రెండు రోజులలో రహదారి చూపకపోతే వచ్చే గురువారం స్థానిక ప్రజలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మా సంఘానికి అతనికి ఎటువంటి సంబంధం లేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ బహుజన సంక్షేమ సంఘానికి గౌరవ అధ్యక్షుడినంటూ ఇటీవల హుసేన్ అనే వ్యక్తి అసత్య ఆరోపణలు ఫేక్ వీడియో చేయడం సరైందికాదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలోఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెట్టుపేరు చెప్పుకొని కాయల మ్ముకునేలా హుస్సేన్ మా సంఘాన్ని అడ్డుపెట్టుకొని తన పబ్బం గడుపు కుంటున్నా రని ఆరోపించారు. అతనికి మా సంఘానికి ఎటువంటి సంబంధం లేదు కొంత మంది అతనికి వత్తాసు పలికి ఫేక్ వీడియో లో మాట్లాడించడం సరైందికార దన్నారు. ఇప్పటికైనా హుస్సేన్ మా సంఘన్ని అప్రతిష్టపాలు చేసే పద్ధతులకు స్వస్తి పలకాలని కోరారు. లేని పక్షంలో అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో పాటు కాల్వలు ఏర్పాటు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-వేంపల్లె: రాయలసీమ పరిధిలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడంతో పాటు కాల్వలు ఏర్పాటు చేయాలని సీపీఐ పేర్కొంది. వేంపల్లి ఎస్ టి యు ఆఫీస్ లో కరపత్రాలు విడుదల చేసిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు మాట్లాడుతూ గాలేరు-నగరి, తెలుగు గంగ, రాజోలి (కె.సి కెనాల్), హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులు, పంటకాల్వల పూర్తికి నిధులు, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామానికి త్రాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కరువు, వలసలు, ఆత్మహత్యల నుండి శాశ్వత విముక్తి చేయాలని సిపిఐ దశలవారి పోరాటాలకు శ్రీకారం చుట్టిన్నారు. జులై 17 నుండి ప్రాజెక్టుల పరిశీలన చేపట్టి ఆగస్టు 6న ప్రాజెక్టుల మహాసభ పేరుతో రాయలసీమ ప్రాజెక్టుల పైన అతి పెద్ద సభను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ప్రతి బడ్జెట్లో రాయలసీమ ప్రాజెక్టులకు మొండి చేయి చూపుతున్న పాలక ప్రభుత్వాలు 67.4 వేల చ.కి.మీ వైశాల్యం, 1 కోటి 51 లక్షల 84 వేల జనాభా90 లక్షల సాగుయోగ్యమైన భూమి కలిగిన రాయలసీమలో తగినంతవర్షపాతం నమోదుకాక, పంటలు ఎండిపోయి, కరువువాతాన పడటం.ఒకవేళ అదునుదాటి అరకొరగా సాగుచేసిన పంటలను అకాల వర్షాలుపొట్టన పెట్టుకుంటున్నా యని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వేసవి ఆరంభంలోనే భూగర్భ జలాలగణనీయంగా పడిపోయి, గుక్కెడు మంచినీటి కోసం పదుల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని వారు వాపోయారు. గత పదిసంవత్సరాల కాలంలో సాధారణసాగు విస్తీర్ణం 8 లక్షల ఎకరాలు దాటలేదంటే నీటి సమస్య ఎంతతీవ్రం గా ఉన్నదో అర్థమవుతుందన్నారు. సీమ నీటి కష్టాలు పోవాలంటే కృష్ణాజలాలు రాయలసీమకు మళ్ళించాలని చేపట్టిన వీరోచిత పోరాటాలఫలితంగా నిర్మిస్తు న్న గాలేరు - నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, కేసీకెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకు రాజోలి ప్రాజెక్టులు పాలకులనిర్లక్ష్యానికి గురై పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రాజెక్టు పనులుసకాలంలో పూర్తికాకపోవడం వలన అంచనా వ్యయం అమాంతం పెరిగిపోవడమే కాకుండా, ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందన్నారు. పంట కాలువలు ప్రాజెక్టులు పూర్తిగా సిపిఐ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శులు భాష, బ్రహ్మం, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఓబయ్య పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై దాడి తగదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో 13 వ డివిజన్ నందు ప్లానింగ్ కార్యదర్శిగా పనిచేస్తున్న రామమోహన్‌పై కొంద రు వ్యక్తులు సచివాలయంలోకి వెళ్ళి దౌర్జన్యంగా చేసిన దాడిని కడప జిల్లా ఏపీఎన్‌జీవో అధ్యక్షు లు, జేఏసీ చైర్మన్ బి.శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మన గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థను మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పా టు చేసి, ప్రజలకు అన్ని రకాల సేవలను సచివాలయం వ్యవస్థ ద్వారా అందుబాటులో వుంచారు. ఈ క్రమంలో ప్రజా సేవలో విధులు నిర్వర్తించే క్రమంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను పై అధికారుల ఆదేశాలతో ఆపారని, సదరు ఉద్యోగులపై దాడి చేయడం దుర్మార్గమని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, అంతే కాకుండా సచివాలయం ఉద్యోగులపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా జిల్లా ఎస్పీ, కలెక్టర్ వారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సచివాలయం ఉద్యోగులపై దాడులు జరిగిన వెంటనే స్పందించి వెంటనే దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేయించి, సచివాలయం ఉద్యోగులకు అండగా నిలిచిన కార్పొరేష న్ కమీషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో జిల్లా కార్యదర్శి రవి కుమార్, కడప నగర అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డి, ఏపీ ఎన్‌జీఓ నాయకులు నాగార్జున రావు, పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు హీరా మియ్యా, కార్య దర్శి ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ హరి రామ్, నాయకులు లక్ష్మణ్, హేమంత్ కుమార్, కవిత తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ద్వార రుచికరమైన భోజనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్నా క్యాంటీన్ ద్వారా రుచికర మైన భోజనాన్ని అందిస్తున్నామని టీడీపీ నాయకు డు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు. సోమ వారం అన్నా క్యాంటీన్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సురేష్‌నాయుడు మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఈనెల 5వ తేది నుండి అన్నా క్యాంటీన్ ప్రారంభిం చడం అనూహ్యమైన స్పందన పేదలు వచ్చి కడుపు నిండా భోజనం చేస్తున్నారని ఇది ఎంతో తృప్తి ఇస్తుందన్నారు. అనాడు ఎన్టీ రామారావు ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చాక రూ.2కే కేజి బియ్యం పేదలకు అందించిన ఘనత అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు హయాంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేసి రూ.5కే పేదలకు భోజనం అందించడం జరిగిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. అన్నా క్యాంటీన్‌ను తన సొంత నిధులతో ఏర్పాటుచేసి పేదలకు రుచికరమైన భోజనం అందిస్తున్నానన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, ప్రభాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, పాణ్యం సుబ్బరాయుడు, ఖలీల్, సిద్దయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

సెంటుస్థలం ఆక్రమించి ఉంటే రుజువు చేయండి
మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దు టూరులో రాజకీయా న్ని అడ్డుపెట్టుకొని ఒక సెంటు స్థలాన్ని ఎమ్మె ల్యే మరియు బంగారు రెడ్డి, కిరణ్ రెడ్డిలు ఆక్రమించి వాటిని పెద్దాయన వరదరాజుల రెడ్డి రుజువు చేయాలని వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మాట్లాడుతూ ఇటీవల పెద్దాయన వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరులో అభివృద్ధి ఎక్కడని, భూ కుంభ కోణాలు పెరిగిపోయా యని ఎమ్మెల్యే రాచమల్లు, బంగారురెడ్డి, కిరణ్‌రెడ్డి భూకబ్జాలకు పాల్పడ్డారని దాదాపు రూ.1000కోట్ల భూ కుంభకోణం జరిగిందని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. కిరణ్‌కుమార్ రెడ్డి 26సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, ఈ వ్యాపారంలో ఏ ఒక్కరిదైన స్థలం దౌర్జన్యంగా తీసుకొని ఉండే ఒక్కరితో చెప్పించగలరా అని ప్రశ్నించారు. పెద్దాయన వరదరాజుల రెడ్డి రాజనీతి లో మాట్లాడాలని కేవలం అబాండాలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశం లో కౌన్సిలర్లు కమాల్‌బాష, పోసాభాస్కర్‌లు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో బీజేపీ విఫలం: కాంగ్రెస్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దేశ మహిళలకు రక్షణ కల్పించ డంలో బీజేపీ పూర్తిగా విఫలం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పట్టణ అధ్యక్షుడు ఎల్లయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రాజీవ్ సర్కిల్‌లో ఎల్లయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణిపూర్ మహిళల గ్యాంగ్ రేప్ విశయంలో కేం ద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశా రు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలకు నగ్నంగా ఊరేగించి సామూ హిక అత్యాచారానికి పాల్పడిన ఘటన అత్యంత హేయమైనదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు తక్షణం దీనిపై స్పందించాలని అన్నారు. మణిపూర్‌లోని జాతుల, కలహాల వల్ల ఇద్దరు యువతులను వివస్త్రలను చేసే స్థాయికి దిగజారిందండే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయో అర్థం కాని స్థితి నెలకొని ఉందన్నారు. ఆ సంఘటన జరగడమే కాకుండా వీడియో తీసి వైరల్ అయిందంటే ఎంత హీన సంస్కృతి ప్రబలి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ జోక్యం చేసుకోవాలని సుప్రిం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించా రంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా, ఈ సంఘటనకు దారి తీసిన పరిస్థితులను వివరించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, అంతే కాకుండా మణిపూర్ జాతుల సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం దిశగా తక్షణం ప్రయత్నం చేయాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రాజీనామ చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం ఉప అధ్యక్షుడు ఖలందర్, నాయకులు మహమ్మద్ రఫి, ఖాదర్‌వల్లి, మహబుబ్ బాష, అల్లాబకాష్, మస్తాన్, దేవరాజు, సత్యరాజు, ఖాదర్‌బాష, మౌలాలి పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

వెలుగల్లు ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేయాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం వెలుగల్లు గ్రామం వద్ద నిర్మించిన వెలుగల్లు ప్రాజెక్టు చిన్న పెద్ద కాలువలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ కు వినతి పత్రం సమర్పించారు సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు ప్రాజెక్టు పూర్తి నిర్మాణం అయినా పూర్తిస్థాయి నీటిమట్టం వచ్చినా కాలువల నిర్మాణాలు పూర్తికాక రైతులకు సాగునీరు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రాజెక్ట్ కుడికాలు ద్వారా 600 ఎకరాలు ఆయకట్టు ఉందని ఎడమ కాలువ కింద 23,400 ఎకరాలు ఆయకట్టు భూములు ఉన్నాయని కాలవలు పూర్తయితే ఈ ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు పంట పొలాలతో సస్యశ్యామలమవుతుందని రంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులు కృషి చేసి కాలవల నిర్మాణాలు పూర్తి చేయడానికి ప్రయత్నించాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం వచ్చినప్పుడు నాయకులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి వృధాగా పాపాగ్ని నదికి నీళ్లు వదిలేస్తున్నారని దీనివల్ల నీళ్లు వృధాగా వెళ్ళిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెలుగల్లు ప్రాజెక్టు కాలువలు పూర్తిచేయాలని రంగారెడ్డి కోరారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగు చేసుకోవడానికి ఎకరాకు పదివేల రూపాయలు రైతుకి ఇవ్వాలని సబ్సిడీ ధరలతో ఎరువులు పురుగు మందులు విత్తనాలు మంజూరు చేయాలని రంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు మహిళా అధ్యక్షురాలు సుమిత్రమ్మ సీనియర్ కళాకారులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజాసమస్యలు పరిష్కరించడమే లక్ష్యం:తాహాశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజాసమస్యలు పరిష్కరించడమే రెవిన్యూ శాఖ లక్ష్యం అని తాహాశీల్దారు బి రామమోహన్ పేర్కొన్నారు.సోమవారం తాహాశీల్దారు కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ దారులను తిప్పుకోకుండా తక్షణం పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పారదర్శకంగా విచారణ జరిపి ఫిర్యాదు దారుడు సంతృప్తి చెందాలా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్చిన గడువు లోపల ఓటు నమోదు చేర్పులు మార్పులు సవరణలు పూర్తి చేయాలన్నారు. ఆర్ఐ రాజశేఖర్,మండల సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, విఆర్ఓలు తదితరులు స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను దళితులకు పంచాలి

మాల మహానాడు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర -రాజంపేట: దశాబ్దాలుగా భూమిలేని నిరుపేద దళితులకు అందరికీ ప్రభుత్వం భూములను పంచడంలో విఫలమవుతుందని మాల మహానాడు ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లింగం నాగేశ్వరరావు, రాజంపేట మండల అధ్యక్షుడు అంబారపు కిరణ్ కుమార్ అన్నారు. రాజంపేట డివిజన్ కేంద్రంలోని పెనగలూరు, చిట్వేల్ మండలంలో ఉన్నటువంటి నిరుపేద దళితులకు ప్రభుత్వ భూములు పంచాలని సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీషను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనగలూరు మండలంలో సర్వేనెంబర్ 1050లో నల్లపరెడ్డిపల్లి వద్ద ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని నిరుపేద దళితులకు ఇవ్వాలని తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. 8 నెలల గడుస్తున్న దళితులకు న్యాయం చేయలేదు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పలుకుబడి ఉన్నటువంటి అగ్రవర్ణాల వారికే ప్రభుత్వ భూములను అంటగట్టడం జరుగుతుందన్నారు. దళితులకు భూమి ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళితే ఏ ఒక్కరూ స్పందించరన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని భూమిలేని నిరుపేద దళితులందరినీ గుర్తించి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో మాల మహానాడు ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళితులకు భూములు ఇవ్వాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.

వచ్చెనెల 20వ తేది లోగా సమస్య పరిష్కారించకుంటే ఆమరణ నిరాహార దీక్ష: జనసేన

విశాలాంధ్ర-మదనపల్లె: జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ చేపట్టిన రిలే నిరాహారదీక్షకు అధికార యంత్రంగంలో కదలిక వచ్చింది. సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లె మున్సిపాలిటీ అనపగుట్ట, చంద్ర కాలనీ, బి.కే.పల్లి వాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. నిరాహారదీక్ష చేపట్టడానికి ముందే డియాస్పీ కేశప్ప ఆధ్వర్యంలో సిఐ మహబూబ్ బాషా, ఎస్ఐ హరిహర ప్రసాద్ పర్మిషన్ లేదంటూ మైక్ సెట్, కుర్చీలు తొలగించారు. మైఫోర్స్ మహేష్ అక్కడికి విచ్చేసి రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. డిఎస్పీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రమిలా దీక్ష శిబిరం వద్దకు విచ్చేసి మైఫోర్స్ మహేష్, స్థానిక ప్రజలతో చర్చలు జరిపారు. మున్సిపాలిటీ పరిధిలోని చంద్ర కాలనీ, అనపగుట్ట, మంజునాధ కాలనీ, బి.కె.పల్లిలో ఇంటికి మంచినీటి సౌకర్యం, రోడ్లు, మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలనే తమ డిమాండ్ ను స్పష్టం చేశారు. మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో చేపట్టిన జనం కోసమే జనసేన కార్యక్రమంలో ప్రత్యక్షంగా చూసిన సమస్యలను ఆయా కాలనీ వాసులతో కలిసి నెల రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మురికినీటి కాలువలు ఏర్పాటు చేయాలని, ఇంటింటికి మంచినీరు సరఫరా చేయాలని, వీధులలో సిమెంటు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

సుండుపల్లెలో జగనన్న సురక్ష విజయవంతం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందని వైకాపా నాయకులు, మండల జెసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్ సుండుపల్లెలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 15 గ్రామ పంచాయతీలలో 19491 ఇళ్లు ఉండగా జగనన్న సురక్ష కింద 15277 ఇళ్లను సర్వే చేసినట్లు, మండల వ్యాప్తంగా ప్రజలు దరఖాస్తు చేసుకున్న 7754 ధ్రువపత్రాలను మండల తహసీల్దార్,ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు గ్రామ అధికారుల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మండల స్థాయి అధికారులకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు, మరీ ముఖ్యంగా వాలంటీర్లకు, వైకాపా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో మధురెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి, తిమ్మసముద్రం శివాలయం చైర్మన్ శంకర, వైసిపి నాయకులు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు

విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని దిగువ రాచపల్లి పంచాయతీలోని పెద్దూరు కస్పాలో పారిశుధ్యం చర్యలపై సోమవారం సర్పంచ్ గంగులమ్మ, అధ్వర్యంలో అధికారులు ఎంపిడిఓ మల్లేశ్వరి, ఈవో అండ్ పిఆర్ డి రామచంద్రా రెడ్డి ఏఈఅర్. డబ్ల్యు ఎస్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి జగదీష్ , చంద్రుడులు మురికి కాలువలు మురికి గుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వారు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల చుట్టూ మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, అదేవిధంగా తమ ఇండ్ల నుండి వచ్చే మురికి నీటిని రోడ్లపైకి వదలకుండా గుంతల ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పంచాయతీ నిధులతో సర్పంచ్ గంగులమ్మ అధ్వర్యంలో గుంతలు ఏర్పాటు చేసుకొని రింగు తోట్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మంగళవారం నుండి పారిశుద్ధం చర్యలు చేపట్టి ప్రజలు జబ్బుల బారిన పడకుండా మంచి సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు తెలిపారు. మూడు రోజుల్లో పంచాయతీలో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా పారిశుద్ధ్య పనులు చేపడతామని ప్రజలకు తెలిపారు. అంతేగాకుండా పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు, డ్వాక్రా గ్రూపు మెంబర్లు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణి

విశాలాంధ్ర- సుండుపల్లె : మన తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం జీకే రాచపల్లిలో కరెంట్ సర్క్యూట్ వలన పూరిగుడిసె కొద్ది రోజుల క్రితం దగ్ధం అయింది. ఆ కుటుంబానికి సోమవారం 6000 రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని రెడ్డిచర్ల శివశంకర్ తెలియజేశారు. ఆర్థిక సాయం అందజేసిన తెలుగు సేవాసమితికి బాధితురాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, నంద్యాల సిద్దేశ్వర, దేరంగుల సతీష్, రామ్మోహన్, శ్రీధర్ పాల్గొన్నారు.

స్పందన అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జేసి ఫర్మన్ అహ్మద్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిన సర్వీస్ రిక్వెస్ట్ లకు టోకెన్ జనరేట్ చేసి ఇంకనూ పరిష్కరించని వాటిని వెంటనే ఈ మేరకు జిల్లా అధికారులు ఆయా ఎంపీడీఓలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

పంట పొలాల్లో క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు: పట్టించుకోని అధికారులు

విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు వ్యక్తులకి తీవ్ర గాయాలు : చిన్న ఓరంపాడులో వరుస ప్రమాదాలు

విశాలాంధ్ర -ఓబులవారిపల్లి : చిన్న ఓరంపాడు కాలనీకి పోయే దారిలో చేకూరి రమణయ్య నాయుడు పంట పొలాల్లో వ్యవసాయబోరు మరమ్మతులు గాను మిషన్ రాగా పైన వేలాడుతున్న 11 కెవి విద్యుత్ లైన్ తగిలి తమ్మిశెట్టి విష్ణు, తమ్మిశెట్టి చైతన్య రెడ్డికి తీవ్ర గాయాలు హుటాహుటిన రాజంపేట హాస్పిటల్ కు తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుపతి హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఓబుల వారి పల్లి ప్రాంతానికి చెందిన తమ్మిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు చదువుకుంటు న్నారని తండ్రికి సహాయం చేసే దానికి వచ్చారని ఇంతలోనే ఇలా ఘోరం జరిగిపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న ఇద్దరు కుమారులు తీవ్ర గాయాలు పాలవడంతో తండ్రిని ఓదార్చే దానికి ఎవరి తరం కాలేదు తండ్రి కనులు ఎదుటే ఇలాంటి ఘోరాలు చూడవలసి వస్తుందని అనుకోలేదని అయిన రోదించారు. ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆడవాళ్ళని రక్షించని వాళ్ళు దేశాన్ని రక్షిస్తారా

బేటి బచావో భేటీ పటావో అంటే ఇదేనా:సిపిఐ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : దేశవ్యాప్తంగా సంచలనం రేపించినటువంటి మణిపూర్ ఘటనను నిరసిస్తూ సోమవారం మహిళా సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి జూనియర్ కళాశాల ఆవరణంలో దోషులను కఠినంగా శిక్షించాలని చెప్పి మానవహారం నిర్వహించి నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మణిపూర్లో మూడునెలలుగా దాచిపెట్టిన హింస ఒక్కసారిగా బట్టబయలయింది. మణిపూర్ మారణకాండను భరతమాతలపై జరిగిన పైశాచిక అత్యాచార దాడులను తీవ్రంగా ఖండిద్దాం. ఉన్మాద రాజకీయాలను వాటి సైద్ధాంతిక భావజాలాన్ని తిప్పికొడదామని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మహిళా సమైక్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందంజ: వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర-గాలివీడు: వైకాపా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం గాలివీడు గ్రామ పంచాయతీ పరిధిలో డిలక్స్ హోటల్ దగ్గర సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వంలో గాలివీడు పంచా యతీ అభివృద్ధి చాలా మెరుగ్గా సాగుతుందన్నారు. పంచాయతీ పరిధిలో ఎక్కడ కూడా రోడ్డు సమస్య రాకుండా చూస్తున్నా మన్నారు. అన్నిరకాలుగా మౌళిక సదుపాయాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ జేసిఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ మోహియుద్దీన్, ఆదినారాయణ రెడ్డి,సుబ్బారెడ్డి బీసీ నాయకులు బండి పరుశురాం, షేక్ మక్బుల్,షాన్వాజ్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల సమస్య ఎదుర్కొంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల కారణంగా విద్యా రంగం సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఈ క్రమంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు 25న విద్యాసంస్థల బంద్ కు విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం వారు సహకరించి, జయప్రదం చేయాలని ఎస్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుఅమృత్ తేజ.మద్దెల తెలిపారు.

పేదరిక నిర్మూలన ధ్యేయం:చింతల

విశాలాంధ్ర-పీలేరు:- జగనన్న పాలనలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పీలేరు మండలం బాలవారి పల్లి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు, సంక్షేమాల గురించి వివరించారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చేలా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు.బాలంవారిపల్లి గ్రామస్తులు చింతల రామచంద్రారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రాష్ట్ర అభివృద్ధి మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికలలో కూడా జగనన్నకు అండగా నిలిచి వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఆదరించాలని ఆయన ప్రతి ఇంటింటికి గడప గడపకు మన ప్రభుత్వంలో తెలిపారు.

ఓటర్ల పరిశీలనలో డిఎల్ఓలకు సహకరించాలి

విశాలాంధ్ర - రామాపురం: గ్రామాలలో ఓటర్లు పరిశీలనలో తెలుగు దేశం పార్టీ నియమించిన బూత్ సహాయకులకు సహకరించాలని లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ తాసిల్దా ర్ను సోమవారం కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు కలెక్టర్ బూత్ స్థాయి నాయకులను సలహాలు తీసుకొని ఓటర్ పరిశీలన చేయాలన్నారు. ఈ మేరకు రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి కలెక్టర్కు బిఎల్ఓల లిస్ట్ అందజేశారు. ఇప్పటికైనా కలెక్టర్. తాసిల్దార్లకు ఆదేశాలు ఇచ్చి తమ పార్టీ తరఫున నియమించిన బిఎల్ఓలకుసహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు నాగభూషణ్ రెడ్డి. బాబు. మహమ్మదులు. పాల్గొన్నారు.

మహిళల జీవన ప్రమాణాలు మెరుగుకోసమే

'మహిళాశక్తి పథకం

ఇంటింటికి కార్యక్రమంలో కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర- పీలేరు:- పీలేరులోని తొమ్మిదోవరోజు ఇంటింటికీ నల్లారి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టనున్న సంక్షేమాలు గురించి ప్రతిఒక్కరికి చక్కగా వివరించి ప్రచారాన్ని కొనసాగించారు. మహిళల్లో జీవన ప్రమాణాలు పెంచ డంకోసమే మహిళాశక్తి పేరిట మహిళా సాధికారతకై రిజర్వేషన్లు, తెచ్చి మహిళల్లో విప్లవాత్మక మార్పులు తీసుకోరావడం కోసం మహిళలకు ఆర్థికంగా మరోమెట్టు ఎక్కించడానికి తెలుగుదేశంపార్టీ శ్రీకారం చుట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారికిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా మహిళా సాధికారత, అభ్యుదయానికి ఎనలేని కృషిచేసిన తెలుగు దేశంపార్టీ అప్పట్లోతీసుకొన్న చారిత్రాత్మక నిర్ణయాల ఫలితం నేటికి తెలుగింటి ఆడపడుచులు అనుభవిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబురెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లెల రెడ్డిబాష, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సాధికారకమిటీ కార్యదర్శి పురం రామ్మూర్తి, రాజంపేట నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కుప్పం రవిచంద్రా రెడ్డి, యల్లెల రెడ్డెప్పరెడ్డి, మాజీమండలఅధ్యక్షులు అమరనాధరెడ్డి, దళవాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచిసూరి) ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర,నియోజకవర్గ ప్రముఖనేత కొత్తపల్లి శ్రీనాధరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర,కలికిరి గిరీస్ మద్దెల,వాసునూరి చంద్రశేఖర్,శివశంకర్, షామియాన జయన్న, కృష్ణయ్య,తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్,కావలిపల్లి గ్రామం వినోద్, లక్ష్మీప్రసాద్, (చిన్న)ఫైరోజ్, మైనార్టీ నాయకులు ఛాన్ బాషా, షోఖత్,వైన్స్ ఖాదర్, పురుషోత్తం రెడ్డి,హనీఫ్,కేజీన్ రెడ్డిబాషా,గాజుల రవికుమార్,"టిఎన్ ఎస్ఎఫ్" ముబారక్, రైతు సంఘం నాయకులు అమరనాధ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి, బుజ్జు,స్పోర్ట్స్ మల్లి,గాండ్ల విజయ్ కుమార్, మొహమ్మద్ పీర్,ఆర్టీసీ నల్లగుట్ట మస్తాన్,సీనియర్ నాయకులు జాఫర్, సుబ్బయ్య, ఖాజాపీర్, రెడ్డిముని,అప్పస్వామి,భాస్కర,మాజీసర్పంచి చంద్రయ్య, సురేంద్ర, బాబు రమేష్,రాజా మహేష్, అబ్దుల్లా, షాబుద్దీన్, రహంతుల్లా, రమాదేవి, అనూరాధ,లక్ష్మీ కాంతమ్మ,షమ, ఎర్రగుంట్లపల్లి అమరనాదరెడ్డి, కప్పరం చంద్రయ్య,మిట్టమీద శివ,సోని బాషా,మహేష్ గంజి,మహేష్ రెడ్డి,అబ్బవరం సురేష్, మంజు, షఫీ,షరీఫ్, సురేష్, క్రాంతి, నాగరాజా, రవి నాయక్, వెంకట రమణానాయక్, అరటికాయల శేఖర,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంబంధించి భూ పంపిణీ

విశాలాంధ్ర - రామాపురం : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం కు శనివారం జరిగిన అసైన్మెంట్ కమిటీ భూ పంపిణీ కార్యక్రమంలో మండలం లోని నల్లగుట్టపల్లి. గువ్వలచెరువు, బండపల్లె, నీలకంఠరావు పేట్, గ్రామాల మినహా మిగిలిన 9 గ్రామాలలో సంబంధించి 193. మంది రైతులు గాను 337-46 సెంటు భూమిని పేదలకు అసైన్మెంట్ కమిటీలో డి.కె.టు. పట్టాలు భూ పంపిణీ మంజూరు చేసినట్లు తాసిల్దార్ అరవింద్ కిషోర్ అన్నారు. స్థానిక తహల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నాలుగు గ్రామాలు మినహా మిగిలిన గోపగుడిపల్లి. సుద్దమల్ల. కల్పనాయుని చెరువు,సరస్వతి పల్లి, రాచపల్లి, హసనాపురం, చిట్లూరు, కుమ్మరపల్లి గ్రామాలకు సంబంధించి 193 మంది నిరుపేద కుటుంబాల రైతులకు సంబంధించి 337.46 ఎకరంలో ప్రభుత్వ భూమిని నిరుపేదలైన రైతులకు భూ పంపిణీ చేసినట్లు ఆయన అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రెండో విడత అసైన్మెంట్ కమిటీలో భూ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

హత్య కేసు దర్యాప్తు వేగవంతం చేయండి

జిల్లా అడిషనల్ఎస్పీ



విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి మండలం, కొండమారేపల్లి పంచాయతీ, బోడుమల్లు దిన్నెలో దారుణ హత్యకు గురైన రైతు రాజశేఖర్ రెడ్డి హత్య కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ తెలిపారు. మదనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఏఎస్పి డీఎస్పీ కేశప్ప, సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు వెంకటేష్, సుధాకర్లతో సమావేశమయ్యారు. అనంతరం బోడుమల్లు దిన్నెలో హత్యకు గురైన రాజశేఖర్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు త్వరగా చేదించాలన్నారు. హత్య వెనుక ఎవరి హస్తం ఉందో త్వరగా తేల్చాలని సూచించారు. ఇప్పటికే ముగ్గురు సీలుతో కూడిన దర్యాప్తు బృందాలు లోతుగా నిందితుల కోసం గాలిస్తున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మరి కొంతమంది సాయంతో కేసును వేగవంతం చేసి నేరస్తులను త్వరగా పట్టుకోవాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నిందితులను పట్టుకుని అరెస్టు చేయాలన్నారు.

స్పందన ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: స్పందన లోఇచ్చిన (ఫిర్యాదులు) అర్జీలకు పరిష్కారం చూపాలని సిపిఐ న్యూ డెమోక్రసీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వై వెంకటరమ ణ లు డిమాండ్ చేశారు సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మావులూరి విశ్వ నాథ్, వెంకట రమణలు ఉద్దేశించి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెర్వు మండల పరిధిలోని వ్యవసాయ రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలు అనేకం ఉన్నాయని చెప్పారు పట్టాదారు పాస్ పుస్తకాలు, అలాగే అడంగల్. వన్ బీలకు సంబంధించి అనేక సార్లు రైతులు అధికారుల కు అర్జీలు పెట్టుకున్న పలితం లేదన్నారు అంతే కాకుండా మారుమూల గ్రామాల్లోని మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు పి రమణ, కూలీ సంఘం ములకల చెర్వు మండల నాయకులు సి. నారాయణ.సుధాకర్ రెడ్డి వెంకటేష్ పెద్ద మండ్యం మండల నాయకు లు అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- ఓబులవారిపల్లె : చిన్నంపల్లి పంచాయతీలో వెలసిన శివుని ఆలయంలో సోమవారం నాడు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మాట్లాడుతూ విశాల వాతావరణంలో శివాలయం ఉండడం సంతోషదాయకమని ప్రతి సోమవారం ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నామని ఆయన అన్నారు. కార్తీక మాసాలలో ఇక్కడ గ్రామస్తులు శివుని మాల ధరించి మండలం నిష్టగా ఉండి ఈ గుడిలోని పూజ లునిర్వహిస్తారని ఆయన తెలిపారు, భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం శివాలయం గుడి అని ఆయన తెలిపారు, ఎంతో మంది దాతలు శివాలయం అభివృద్ధికి సహకరించారని శివాల యం ఇంకా అభివృద్ధి చెంది భక్తులకు చేరువ కావాలని కోరుకుంటున్నారు

సమస్యల పరిష్కారానికై విద్యాసంస్థల బంద్: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-రామసముద్రం: స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి పార్లపల్లి.సూరి సోమవారం మాట్లాడుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు . విద్యారంగంలో రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం:77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేక పోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగుతున్న బంద్ ను జయప్రదం చేయాలని విద్యా సంస్థ యాజమాన్యాలకు , తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి నేడు విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-మదనపల్లి : నగరంలో ఏఐఎస్ఎఫ్ టి ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు భవన్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి మాధవ్, జిల్లా నాయకులు గణేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ప్రభుత్వ నూతన భవనాలను కట్టిస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు విద్యా రంగ సమస్యల పరిష్కారానికై జరుగుతున్నటువంటి విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేషు, ఉపఅధ్యక్షులు వినయ్, సంతోష్,వెంకటేష్, సురేష్ , ప్రశాంత్, శ్రీనాథ్, దామోదర, హరీష్,విజయ్, విష్ణు పాల్గొన్నారు.

టిడిపి మ్యానిఫెస్టోపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - రాజంపేట: ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిన మేనిఫెస్టోలోని మహాశక్తి పథకానికి సంబంధించి టిడిపి నాయకులు సోమవారం ఎన్టీఆర్ కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచినీరు, ఐదు సంవత్సరాలలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేయడం పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా నాయకురాలు మిర్యాల జ్యోతి, యూనిట్ ఇన్చార్జి దగ్గుబాటి వెంకటేశ్వర్లు, పల్లపనేని శ్రీనివాసులు, దుగ్గినేని చంద్రబాబు నాయుడు, కళాధర్, దుర్గ, వెంకటే శ్వర్లు, మహమ్మద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తేనేటి విందుకు హాజరైన చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట పట్టణ శివారులోని నారపురెడ్డి పల్లె నరసింహులు యాదవ్ ఆహ్వానం మేరకు సోమవారం వారి స్వగృహానికి విచ్చేసి వారి ఆదిత్యాన్ని ప్రముఖ విద్యావేత్త సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బండారు బాలయ్య, సుబ్బరాజు,శేషారెడ్డి, సూర్యనారాయణ రాజు,నాగేంద్ర తులసి,వెంకటేష్ యాదవ్, ఎన్టీఆర్ కాలనీ హరికృష్ణ, మైనారిటీ నాయకులు కరీముల్లా,తెలుగు యువత సుహేల్, సుబ్రహ్మణ్యం, రాజేష్ వర్మ, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సర్వే

విశాలాంధ్ర-ఓబులవారిపల్లె : ముదినేపల్లి అరుంధతి వాడలో ఇంటింటిఓటర్ల జాబితా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ అధికారి కె భాస్కర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే మార్పులు చేర్పులు చేసుకోవాలని ఆధార్ కార్డులో వయసు ఓటర్ లిస్టులో వయసులో సరిచేసుకోవాలని ఆయన తెలిపారు, ముఖ్యంగా అప్పుడప్పుడు ఇంటి పేర్లు కూడా మారవచ్చునని మన ఆధార్ కార్డులో ఏదైతే ఉందో దానినే తీసుకొని మనం ఓటర్ లిస్ట్ తయారు చేయాలని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కార్డు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారెడ్డి, ఆర్ .ఐ,రామ్మోహన్, వీఆర్వో సదానందం, బి,ఎల్,ఓ, రాంప్రసాద్ రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి కొండయ్య తెలియజేశారు. సోమవారం యరగుంట్ల జగనన్న కాలనీలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాల పట్ల ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ నందు రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ నందుఅన్ని మందు లు అందు బాటులో ఉన్నాయానారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు దోమ తెరలు వాడాలన్నారు. దీంతోపాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి నిలువలపై మూతలు ఉంచుకోవాలని డ్రై డే. ఫ్రైడే తప్పక పాటించాలన్నారు . గ్రామం లో డి. డి. టి. స్ప్రేయింగ్, లార్వా సర్వే, ఫీవర్స్ సర్వే. చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ డీఎంహెచ్వో మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఎర్పాటు చేశారు. ఈ శిబిరం లో వైద్యులు అక్రమ్, జోతి. మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ యాదవ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ రాణి, హెచ్ఈ బాలరామరాజు, సదాశివారెడ్డి, ఎల్సిలు రమణ ,వెంకటరమణారెడ్డి హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్ఎం భాగ్య లక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

అంజనిపుత్రునికి దీప ధూప నైవేద్యాలు కరువు
శిథిలావస్థలో అంజన్న దేవాలయం

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం మాయం

విశాలాంధ్ర-సుండుపల్లె : అంజని పుత్రునికి దీప దూప నైవేద్యాలు కరువయ్యాయి. కోరిన కోరికలు తీర్చే, వరాలు ఇచ్చే ఆంజనేయ స్వామికి కనీస పూజలు కరువయ్యాయి. సుమారు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన అంజన్న ఆలయాన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో ఆంజనేయస్వామి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ సుండుపల్లె మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అగ్రహారం గుట్టపై వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ముళ్ళ పొదల మధ్యలో పిచ్చి మొక్కలకు, కంప చెట్లకు నిలయంగా మారింది. స్వామివారికి కనీస ధూప దీప నైవేద్యాలు కరువయ్యాయి. హిందువుల ఆరాధ్య దైవం అంజనీ పుత్రునికి కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం హాస్యాస్పదంగా ఉంది. అగ్రహారం గుట్టమీద పీలేరు ప్రధాన రహదారి పక్కన అందరికీ కనిపించే ఆలయానికే కనీస వసతులు లేకపోవడంతో భక్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం మాయం..
ఆలయ భూములు మాయం

సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం మాయమైపోయింది అగ్రహారం గుట్టమీద ఆంజనేయ స్వామి ఆలయం వెనకాల తరతరాలుగా పూజలు అందుకుంటున్న సుబ్రహ్మణ్యం స్వామి ఆలయం మాయమైపోయిందని భక్తులు లబోదిబోమంటున్నారు. ఆలయం శిధిలా వ్యవస్థకు చేరి రాను రాను కనిపించకుండానే మాయమైపోయిందని స్థానికులు వాపోతున్నారు. సుబ్రహ్మణ్యం స్వామి పేరిట ఆలయ భూములు సుండుపల్లి మండలంలో ఉన్నాయని ఆ భూములను కొంతమంది మాయం చేశారని స్థానిక భక్తులు చెబుతున్నారు. సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాన్ని పెట్టేందుకు గుడి లేక ఆంజనేయ స్వామి ఆలయంలోని ఓ పక్కన మూల భాగంలో పెట్టడం జరిగింది. హిందువుల ఆరాధ్య దైవాలు నిత్యం దేశమంతా పూజలు అందుకుంటున్న దేవుళ్లకు రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలంలో నిలువ నీడ లేని పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా పాలకులు అధికారులు స్పందించి ఆలయాల నిర్మాణాలు చేసి స్వామివారికి పూజలు జరిగేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

ఆత్మహత్య కేసులో భర్త అరెస్ట్

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని సుద్దమల్ల పంచాయతీ దూదేకులపల్లి కు చెందిన షేక్ మస్తాన్ బి గత సంవత్సరం జూలై 25 న కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే షేక్ మస్తాన్ బీ ఆమె భర్త షేక్ ఇమ్రాన్ లు వివాహం జరిగిన కొద్ది సంవత్సరాల క్రితం జీవనోపాధికై గల్ఫ్ దేశాలైన కువైట్ కి వెళ్లారు. అక్కడ ఇద్దరూ తమరికి పిల్లలు పుట్టలేదని తరచుగా భార్యాభర్త లు ఇద్దరూ ఘర్షణ పడేవారని. ప్రతిరోజు భర్త వేధింపులు తట్టుకోలేక షేక్ మస్తాన్ బి తన స్వగ్రామానికి చేరుకుంది. ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఫోన్లో భర్త తరచూ వేధిస్తూ ఉండేవాడని భర్త వేధింపులు తట్టుకోలేక గత ఏడాది జులై 25న ఆత్మహత్య తో మృతి చెందిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతురాలు భర్త ఇమ్రాన్ ఈమధ్య లో కాలంలో స్వగ్రామానికి తిరిగి వచ్చినట్లు సమాచారం రావడంతో మృతురాలు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం షేక్ ఇమ్రాన్ ను అరెస్టు చేసినట్లు రామాపురం పోలీసులు తెలిపారు.

పల్లె ఆరోగ్యం ప్రగతికి మూలం: డాక్టర్: రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : ఆరోగ్య సమస్యల్ని వెలికితీసే ఇంటింటి సర్వే కార్యక్రమాలు శాస్త్రీయంగా నిర్వహిస్తేనే ఆరోగ్య సమస్యలకు అడ్డుకట్ట వేయవచ్చునని డాక్టర్ రమేష్ రెడ్డి సిబ్బందికి సూచన లిచ్చారు. సోమవారము తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి , పీలేరు పట్టణ పద్మావతినగర్ లో నిర్వహిస్తున్న మిషన్ ఇంద్రధనస్సు, జ్వరపు కేసుల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశాలను అడ్డుకట్ట వేయడములో భాగంగా, ఇంటింటి సర్వేలో జ్వరం కేసులు కనుగొని తక్షణం తగిన సలహాలు ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వ్యాధుల నిర్ధారణ,చికిత్స తక్షణం అందేలా చూడాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకునే బాధ్యతను నేర్పించాలని,కాచి వడబోసిన నీటి ప్రాముఖ్యతను తెలపాలని, చేతులు శుభ్రత వాటి ఆవశ్యకతను ప్రజల విరివిగా ప్రచారం చేయాలని,వీటి అవగాహనతో ప్రజల అనారోగ్య సమస్యలకు అడ్డుకట్ట వేయవచ్చునని డాక్టర్ రమేష్ రెడ్డి ప్రజలకు మరియు సిబ్బందికి అదేశించి రికార్డు,రిపోర్ట్ ను "ఆన్ లైన్" విధానములో తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ , ఏ. ఎన్. ఎం. విజయ కుమారి, సి హెచ్ ఓ, ఎంఎల్హెచ్ఓ ఆయేషా ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన నాటికి ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- వైసిపి ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీ మేరకు వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తామన్న మాటను నిలబెట్టుకోవాలి
- ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన 2019 మే 30 నాటికి ఉన్న అన్ని అర్హతలు గల కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అర్హత సర్వీస్ పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి సోమవారం పత్రిక విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2002 డియస్సి పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా వ్రాత పరీక్ష వ్రాసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఆర్డర్ ఆఫ్ మెరిట్, క్లియర్ వేకన్సీ, శాంక్షన్ పోస్టు లందు ప్రభుత్వ నియమనిబంధనలు అనుసరించి సుప్రీం కోర్టు నిర్దేశించిన సూత్రాలు పాటించి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 2002 డియస్సి వారు చాలా మంది రెగ్యులర్ కాకుండానే కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులుగానే మరణించారని, వారికి మట్టి ఖర్చులకు కూడా ప్రభుత్వం సాయం చేయలేదని, వారికి ఏక్స్గ్రేషియో గాని,వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే రిటైర్మెంటైన వారు కూడా ఉన్నారని, వారికి ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేదని,వారికి పెన్షన్ లేదని స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలా మంది 55-58 సంవత్సరల వయస్సు పూర్తి చేసుకొని రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారని, ఒకటి రెండు సంవత్సరాల్లో రిటైర్మెంటైపోయే వారున్నారని వివరించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గ్రామ, వార్డు సచివాలయలందు 1లక్ష 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి 2 సంవత్సరాల తరువాత రెగ్యులర్ చేసి ప్రభుత్వానికి 20,30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారిని కేవలం 20,30 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరణ చేయడం వల్ల ప్రభుత్వానికి కొత్తగా పడే ఆర్థిక భారం చాలా తక్కువ మొత్తం మాత్రమేనని ఆయన తెలిపారు.ప్రభుత్వ తీసుకొనే నిర్ణయాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికి వదిలేడం ఏమాత్రం న్యాయంగా లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం నియమించిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే రెగ్యులర్ చేయడం,2019 నాటికి ముందు ఇతర పార్టీల ప్రభుత్వాలు నియామించిన కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల వివక్షతతో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రెగ్యులర్ చేయకపోవడం ఏ మాత్రం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వం అనే తేడా లేకుండా విధుల్లో ఉన్న అర్హులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 2002 డియస్సి పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్

నందు రెగ్యులర్ ఉద్యోగాలు భర్తీకి ఏ నియమనిబంధనలు అనుసరించి నియామకాలు చేస్తారో, అవి అన్నీ పాటించారని, కేవలం నోటిఫికేషన్ నందు రెగ్యులర్ అనే పదానికి బదులుగా కాంట్రాక్టు అనే పదం పెట్టారని, కావున అన్ని అర్హతలు ఉన్నాయని, దొడ్డి దారిన రాలేదని 2002 డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ సిబ్బంది అందరిని బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో 2019 ను భగవద్గీత , ఖురాన్,బైబిల్ లాంటి పవిత్ర గ్రంథాలతో సమానంగా చూడాలని చెప్పిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికల మేనిఫెస్టో హామీలతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన తేదీ నాటికి ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం రాజ్యాంగ బాధ్యత, రాజకీయ బాధ్యత, సామాజిక బాధ్యతలతో పాటు కనీసం నైతిక బాధ్యతను నిర్వర్తించాలని డిమాండ్ చేశారు.

కొనసాగిన జిల్లా గ్రీవెన్ సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఉచిత అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి సోమవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 29వ వారానికి చేరుకుంది. వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో ఈ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు గ్రీవెన్ సెల్ నిమిత్తం వచ్చిన అర్జీ దారులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రుచికరమైన భోజనంతో పాటు అరటిపండును సైతం అందచేస్తున్నారు. వారం వారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన,నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడం హర్షణీయం, ఆదర్శనీయమంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు.

పశువులకు పౌష్టికాహారంతో పాలదిగుబడి పెంచవచ్చు

విశాలాంధ్ర-గాలివీడు: పశువులకు పౌష్టికాహారం అందించడం ద్వారా పాలదిగుబడి పెంచుకోవచ్చని మండల పశువైద్యాధికారి భాస్కర్ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామం రైతు భరోసా కేంద్రంలో రైతులతో కలసి 'పశు విజ్ఞాన బడి' శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు యదకు రాకపోవడం,తిరిగి పొర్లడం వంటి సమస్యలు నివారించడంతో పాటు పాలదిగుబడి మరియు రైతులకు ఆదాయాన్ని పెంచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.అందుకు గాను రైతులు పశువులకు తగిన పౌష్టికాహారం,మినరల్ మిక్చర్,నట్టల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.అంతేగాక చూలు నిలవకపోతే వెంటనే పశువైద్యుని సలహాల మేరకు చికిత్స చేయించాలన్నారు.చివరగా రైతుభరోసా కేంద్రం వద్దకు రైతులు తీసుకువచ్చిన పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు రఘునాధ్,రైతులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై స్పందించండి

హామీలతో సరికాదు, అమలు చేసి కార్మికులు ఆదుకోండి

విశాలాంధ్ర-ఓబులవారిపల్లె : ఏపీ ఎండీసీ సంస్థ పరిధిలో పనిచేస్తున్న ట్రైన్, ఔట్సోర్సింగ్ కార్మికులకు పనికి తగ్గ వేతనం అందజేయాలని జేఏసీ పోరాట కమిటీ సభ్యులు తెలిపారు, సిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగంపేట క్యాంటీన్ యందు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలపై ఏపీ ఎండీసీ యాజమాన్యం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కోట్ల రూపాయలు గడిస్తున్న ఏపీఎండిసి యాజమాన్యం సర్వం కోల్పోయిన మంగంపేట బాధితులకు ఎందుకు న్యాయం చేయలేకపోతుందని ఆయన తెలిపారు, గత ఆరు నెలల నుండి సమస్యలపై పోరాడుతుంటే ఇంతవరకు కార్మికులకు న్యాయం చేయలేదని ఆయన తెలిపారు, పనిచేసే కార్మికులకు వెంటనే డి ఏ అలవెన్స్ చెల్లించాలని ఆయన తెలిపారు, మైనింగ్ చట్టం ప్రకారం కార్మికులకు సెలవులు వర్తింప చేయాలని పెండింగ్ లో ఉన్న 16 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ బిల్లులు కార్మికులకు చెల్లించాలని ఆయన తెలిపారు, కార్యక్రమంలో పోరాట కమిటీ జేఏసీ కన్వీనర్ ఆర్ వెంకటేష్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ బండారు భాస్కర్, కార్మికులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 25 న విద్యాసంస్థల బంద్

ఏఐఎస్ఏ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర వ్యాప్తం గా నెలకొని ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 25 వ తేదీన తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియే షన్ (ఏఐఎస్ఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం అయన ఓ ప్రైవేట్ కళాశాలలో మీడియాతో మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాక మునుపు విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి ప్రస్తుతం విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో నాశనం చేసే విధంగా అడుగులు వేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేసి ఇంటర్ విద్యార్థుల కడుపు కొట్టడం జరిగింద న్నారు.అంతేకాక విద్యార్థులు తక్కువ ఉన్నారనే సాకు చూపించి ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్లను ఎత్తివేయడం జరిగిందని,జీవో నెంబర్ 77 తీసుకొని వచ్చి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్సు మెంట్,స్కాలర్షిప్లు రాకుండా చేశాడని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బోధన,బోధనేతర పోస్టులను భర్తీ చేయలేదని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంతవరకు పంపిణీ చేయలేదని,హాస్టల్లో మౌలిక వసతులు కల్పించలేదని,విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి ఐదు నెలల బిల్లులను విడుదల చేయలేదని,వసతి గృహాలలో ఖాళీగా ఉన్న వార్డెన్, వాచ్మెన్, కుక్, కమాటి పోస్టులను భర్తీ చేయలేదన్నారు.అలాగే ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు సంవత్సరాల డిగ్రీని రద్దుచేసి మూడు సంవత్సరాల డిగ్రీనే కొనసాగించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలను పెంచాలని,ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలలలో అదనపు టీచర్లను నియమిం చాలని,ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బంద్ లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ నాయకులు ప్రవీణ్, సాయికుమార్, గణేష్,ప్రభాకర్, నాగసురేష్, వరప్రసాద్ పాల్గొన్నారు.

గోశాలను సందర్శించిన ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక పంచాయతీ ప్రాంగణంలోని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అట్టహాసంగా గోశాలను ఏర్పాటు చేశారు. పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై వెంకటరెడ్డి,పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా తో కలిసి గోశాలను సందర్శించారు. అతి పవిత్రమైన గోశాలను మంత్రి ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయ మని, అలాగే హిందూ సాంప్రదాయం ప్రకారం గోవులను పూజించాలని, గోవులను ఆరాధ్య దైవంగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. కళాశాల విరామ సమయంలో కూత వేటు దూరంలో ఉన్న పంచాయతీ ఆఫీస్ కు ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి వెళ్లి అక్కడున్న గోవులను సందర్శించి అలాగే గోశాల గురించి ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లుకు, విద్యార్థులకు ప్రస్తుత తరానికి తెలియజేయుటకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ వెంకటరెడ్డికి పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అపూర్వ స్వాగతాన్ని పలికి ప్రస్తుత తరానికి రాబోయే యుగానికి గోమాత, గోశాల గురించి విద్యార్థులకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందనిఇందుకు ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి సహకరించాలని పీలేరు సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలోఈఓ ప్రసాదరెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్,వార్డుమెంబర్లు శ్రీనాధరెడ్డి, అబిద్ , పర్వాష్, పిక్కా రమణ,ఎంపీటీసీలు పైడోడు, జైపాల్రెడ్డి, అనుశ్రీ, పాల్గొన్నారు.

రోజా ఫ్లాట్స్ లో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణం కోటపల్లి శివారులోని జి.వి. చంద్రశేఖర్ రెడ్డి నగర్ (రోజాప్లాట్స్) లో నూతన ట్రాన్సార్మర్ ను హబీబ్, వైసీపీ నేత జివి రాకేష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు మీడియాతో మాట్లాడుతూ జి.వి.శ్రీనాథరెడ్డి తనయుడు జి.వి.రాకేష్ రెడ్డి ఆదేశాలతో నూతన ట్రాన్సార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. జి.వి.రాకేష్ రెడ్డి గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం లో రోజాప్లాట్స్ నందు లో ఓల్టేజితో సమస్యను ఎదుర్కొంటున్నామని స్థానికులు రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్సార్మర్ ఏర్పాటు చేయడంతో లో ఓల్టేజ్ సమస్య తీరిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లిఖార్జున రెడ్డి, ఎంపిటిసి కంభం నరసింహారెడ్డి, ఉదయ్ కుమార్,ఎయంసి డైరెక్టర్ గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, లాయర్ సి.వి.రెడ్డి, స్థానికులు రవీంద్రారెడ్డి, గంగిరెడ్డి, టీచర్ లక్ష్మి రెడ్డి, సూర్యనారాయణ రాజు, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ రెడ్డి పిఏ శీను, తదితరులు పాల్గొన్నారు.

దిగజారి ప్రవర్తిస్తున్న వైసీపీ నేతలు

టిడిపి ఎంపీ అభ్యర్థి గంటా నరహరి

విశాలాంధ్ర -రాజంపేట: అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైఎస్ఆర్సిపి నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటా నరహరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి వైసీపీ నేత సిద్ధవటం మండలం బొగ్గిడివారిపల్లి ఎంపీటీసీ గంగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోదరుడు కుమార్ రెడ్డి, కుమారుడు వెంకీ, కుమార్తె ప్రతిమ, వాళ్ళ సతీమణి చంద్రకళ, వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి, వారి తమ్ముడు ,వారి తమ్ముడి స్నేహితులు ఇంకా కొందరు రౌడీ మూకలు నేకనాపురం గ్రామంలో టీడీపీ నేతల ఇంటిపైకి వచ్చి వారిపై దాడి చేయగా ఎద్దుల శ్రీను, ఎద్దుల వెంకటనరసయ్య, ఎద్దుల వెంకటరత్నమ్మ, సంగా జయచంద్ర, సంగా బాలాజీ, వెంకటనారాయణ ఇంకా మరి కొందరికి గాయాలై కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించగా , అందుబాటులో లేని కారణగా ఫోన్ లో కుటుంబ సభ్యులు తో మాట్లాడటం జరిగిందన్నారు.వారి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ కొందరు వైసిపి గుండాలతో కలసి సిద్ధవటం మండలం మేకనాపురం గ్రామం నందు టిడిపి నేతల ఇండ్లపైకి వెళ్లి ఇంట్లో ఉన్న వారిని ఆడ, మగ తేడా లేకుండా కొట్టి గాయపరచడం చాలా దారుణం., ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి గొడవలకు ,రచ్చలకు తెర లేపుతున్న వైసిపి గుండాలను ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి ప్రోత్సహించడం సిగ్గుచేటని అన్నారు. ఇలా కొట్లాటలు ప్రోత్సహిస్తూ గొడవలకు తెరలేపడం, అమాయకులను హింసించడం, తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని, పదవులు శాశ్వతం కాదని, ఈరోజు మీరు ఉండచ్చు రేపు మాకు టైం వస్తుంది, చిల్లర పనులు మీద ఉన్న శ్రద్ధ నియోజక వర్గ అభివృధి కోసం ఆలోచించమని ఈ సందర్భంగా నరహరి తెలిపారు. అలాగే పోలీసు అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ,దాడి చేసిన వైసిపి రౌడీ మూకపై కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యాలని కోరారు.